

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

బెల్లంపల్లి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చక్రపాణి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగం బలోపేతం కోసం నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేసి, పీఆర్‌సీ అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. గురుకుల, కేజీబీవీ ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు టైమ్ స్కేల్ వర్తింప జేయాలని డిమాండ్ చేశారు.

చారిత్రక నేపథ్యం.. ప్రకృతి సౌందర్యం
- ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న సిద్ధేశ్వరుడు
- పర్యాటక కేంద్రంపై పాలకుల నిర్లక్ష్యం

7



గుహలు

అభివృద్ధికి నోచుకోని 'గిరి'గ్రామాలు
- చిన్నపాటి వర్షానికే దారులన్నీ బురదమయం
- ఇబ్బందులు పడుతున్న గిరిజనులు

8



బురదమయంగా ఉన్న తుమ్మిగూడ రోడ్డు

ఆకట్టుకుంటున్న పెంకుటిళ్లు
- కోస్టల్ స్టైల్‌లో ఇండ్ల నిర్మాణం
- పాత గూనతో ఇంటి పైకప్పు
- తక్కువ ఖర్చుతో అందంగా ముస్తాబు

7



వెలుతురు వచ్చేలా ఏర్పాటు చేసిన పైకప్పు

చెలరేగిపోతున్న అల్లరి మూకలు



- కత్తులు, తల్వార్‌లతో వరుస దాడులు
- హత్యలు చేసేందుకూ వెనకాడని వైనం
- భయాందోళనలకు గురవుతున్న ప్రజానీకం
- నిత్యకృత్యమైన సెటిల్‌మెంట్లు, దాడులు
- పోలీసుల కళ్లుగప్పి పనికానిస్తున్న గ్యాంగ్‌స్టర్‌లు



జిల్లాలో ఇటీవల వరుసగా జరుగుతున్న దాడులు ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. మద్యం, గంజాయి మత్తులో, పాత కక్షలు, ఆస్తి తగాదాలు, భూ పంచాయతీలపై పరస్పర దాడులు జరుగుతున్నాయి. రాజకీయంగా సైతం ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. వరుస సంఘటనలతో శాంతిభద్రతలు పోలీసులకు సవాల్‌గా మారాయి.

మంచిర్యాల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం అల్లరిమూకలకు అడ్డాగా మారింది. భూముల సెటిల్‌మెంట్లు, గొడవల్లో మారణాయుధాలతో హల్‌చల్ సృష్టిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటీవల వరుసగా జరుగుతున్న పలు సంఘటనలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. జూదం, వ్యభిచారం, సెటిల్‌మెంట్లు, గంజాయి వినియోగం, మారణాయుధాల వాడకంనిత్యకృత్యమైంది. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అక్రమార్కులు వచ్చి అక్రమ దందాలు కొనసాగిస్తున్నారు. ఎదురు తిరిగిన వారిని మారణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. బహిరంగంగా కత్తులు, తల్వార్‌లు, ఇతర మారణాయుధాలతో సంచరిస్తున్నా ప్రశ్నించేవారు కరువయ్యారు. సంఘనలు జరిగి, ఫిర్యాదులు అందితే తప్ప పోలీసులు స్పందిస్తున్న దాఖలు అరుదుగా కనిపిస్తున్నాయి.

దాడులతో భయానక వాతావరణం

జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ నాటి నుంచి మంచిర్యాల నగరం అభివృద్ధి చెందుతోంది. జిల్లాలోని ఇతర పట్టణాలు, పరిసర ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు, వ్యాపారస్తులు జిల్లా కేంద్రంలో స్థలాలు కొనుగోలు చేస్తూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మారుమూల ప్రాంతాల్లోనూ నగరం వేగంగా విస్తరిస్తోంది. ఇదిలా ఉండగా అసాంఘిక కార్యక్రమాలు కూడా అంతే వేగం పుంజుకున్నాయి. జన సంచారం పెరుగుతుండటంతో అక్రమ దందాలు కూడా అడ్డగోలుగా విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ బిజినెస్ కొత్తపుంతలు తొక్కుతోంది. ప్రభుత్వ స్థలాలు, పట్టా భూములను కబ్జా చేయడం, అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టడం, ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేసే సంఘటనలు పెరుగుతున్నాయి. సెటిల్‌మెంట్ల పేరుతో వివాదాల్లో తలదూరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

వరుస దాడులతో ప్రజలు బెంబేలు

జిల్లా కేంద్రంలో ఇటీవల జరుగుతున్న వరుస దాడులు సామాన్య ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అవసరమైతే ప్రత్యర్థి వర్గాలను మట్టుబెట్టేందుకూ వెనకాడటం లేదు. పట్టపగలు మారణాయుధాలతో తిరుగుతూ ప్రత్యక్ష దాడులకు దిగుతున్నారు. కొద్ది రోజులుగా పట్టణంలో ఏకంగా గ్యాంగ్ వార్‌లు జరుగుతుండటంతో అలజడి చెలరేగుతోంది. ఐబీ చౌరస్తా, బైపాస్ రోడ్డు, హమాలివాడ, తదితర ప్రాంతాల్లో జరిగిన తగాదాల్లో కత్తులు, తల్వార్లు వినియోగించడం పరిస్థితికి అద్దం పడుతోంది. నేరాలు అదుపు తప్పుతుండగా, శాంతి భద్రతల నిర్వహణ పోలీసులకు సవాలుగా మారింది. వివిధ సంఘటనలకు సంబంధించి పోలీసులు పలువురు నేర చరిత ఉన్న వాళ్లను అరెస్టు చేసి, జైలుకు పంపుతున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదు.

మచ్చుకు కొన్ని ఘటనలు...

- పట్టణంలోని తిలక్‌నగర్‌లో బతుకమ్మ సంబరాల సందర్భంగా జరిగిన దాడుల్లో ఇద్దరు యువకులపై దాడికి పాల్పడ్డారు.
- హమాలివాడ సప్తగిరి కాలనీలో యువకుడిపై స్థానికులు కొందరు దాడి చేశారు.
- అశోక్‌రోడ్డులో దుర్గామాత నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్ విషయంలో యువకుడి పలువురు దాడి చేసి కొట్టారు.
- ఈ నెల 10న హమాలివాడలో భూమి విషయంలో తల్వార్‌తో చంపేందుకు ప్రయత్నించారు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధితులు నేరుగా పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనలో

---మిగతా 7లో

న్యూస్ బాక్స్

వ్యవసాయాధికారిగా యామిని



చెన్నూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు మండల వ్యవసాయశాఖ అధికారిగా కొలిపాక యామిని ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జైపూర్ ఏవో మార్క్‌గ్లాడ్‌స్టన్ చెన్నూరు ఇన్‌చార్జి ఏవోగా కొనసాగుతున్నాడు. ఆ శాఖ ఉన్నతాధికారులు యామినిని చెన్నూరు ఏవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. యామినిని ఏఈవోలు, సిబ్బంది సన్మానించారు.

27న ఎమ్మార్పీఎస్ సమావేశం

జన్నారం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): జన్నారం మండలంలో ఈ నెల 27న జరిగే ఉమ్మడి జిల్లా ఎంఆర్‌పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య కోరారు. ఆదివారం జన్నారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. మాదిగ, ఉపకులాలకు చెందిన సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు ప్రభుదాస్, నాయకులు రవి, ఇందయ్య, కృష్ణ, రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

కుమరంభీం వర్ధంతి

కాసిపేట, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): కుమరంభీం వర్ధంతిని ఆదివారం సాలెగూడెంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీల హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. నాయకులు గణపతి, ప్రభాకర్, మాణిక్‌రావు, శేఖర్, జైతు, జలపతి పాల్గొన్నారు.

కార్యాలయం ప్రారంభం

తాండూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): తాండూర్‌లో ఆదివారం మండల ఫొటో అండ్ వీడియగ్రాఫర్స్ అసోసియేషన్ యూనియన్ కార్యాలయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్, మాజీజెడ్పీటీసీ బానయ్యలు ప్రారంభించారు. దసరా సందర్భంగా నిర్వహించిన ఫొటో కాంపిటేషన్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. శంకర్, జుబేర్, చంద్రశేఖర్, శోభన్, రమేష్, రవికిరణ్, కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కార్యవర్గం

జన్నారం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణ పద్మశాలి సంఘం కమిటీని మండల అధ్యక్షుడు గంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణాధ్యక్షుడిగా కృష్ణ, ఉపాధ్యక్షుడిగా కందుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా దోమల భాస్కర్, ప్రచార కార్యదర్శిగా అంజన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వర్షం.. నష్టం...



పెద్దంపేటలో నేలవాలిన వరి పంట

హాజీపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన వరిపంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం రైతులకు నష్టం కలిగించింది. శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మండలంలోని పెద్దంపేట, గొల్లపల్లి, బుద్ధిపల్లి గ్రామాల్లో వరి పంట నేలవాలింది. మరో 15 రోజుల్లో పంట చేతికి వచ్చేవేళ అకాల వర్షం నష్టాన్ని మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షానికి పలు గ్రామాల్లో ఉన్న వరి పంట నేలవాలింది. ఇప్పటికే పొట్టదశలో ఉన్న వరి పంట వర్షానికి నేలవాలడంతో రైతులు దిగులు చెందుతున్నారు. పోలంపల్లి పరిధిలోని మాంతమ్మ దేవాలయం సమీపంలో ఉన్న నక్క రాజన్న, పోటు భాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డితోపాటు నక్క మల్లేష్‌ల వరి పంటలు నేలమట్టమ య్యాయి. పోలంపల్లిలో దాదాపు 50ఎకరాల వరి పంట నేలమట్ట మైంది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

పవర్ ప్లాంటులో యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

జైపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభావిత గ్రామాల యువతకు పవర్‌ప్లాంట్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ, రూ.127 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగుల కోసం చెన్నూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి నైపుణ్యాలు పెంచి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కుందారంలో ఎమ్మెల్యేను అధికారులు, కార్యదర్శులు సన్మానించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఫయాజ్, సత్యనారాయణరెడ్డి, విశ్వంబర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

చెన్నూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మార్నింగ్ వాక్ నిర్వహించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల శ్రీకాంత్ తండ్రి చనిపోగా అతని కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.

కేసులకు భయపడేది లేదు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

గర్మిళ్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు తమపై కేసులు పెట్టేందుకు చూస్తున్నాడని, కేసులకు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రేంసాగర్‌రావు తమపై చేస్తున్న వ్యాఖ్యల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. మంచిర్యాల- అంతర్గాం బ్రిడ్జిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ప్రేంసాగర్‌రావు పెంచి పోషిస్తున్న నాయకత్వంతోనే కొట్లాటలు, దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ ధర్నా



మంచిర్యాలలో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు



బెల్లంపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే..



తాండూర్‌లో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గర్మిళ్ల, బెల్లంపల్లి, చెన్నూరు, నెన్నెల, జైపూర్, కోటపల్లి, తాండూర్, కాసిపేట, వేమనపల్లి (ఆంధ్రజ్యోతి): షరతులు లేకుండా పంట రుణమాఫీ చేయాలని, వానాకాలానికి సంబంధించి రైతు భరోసా నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తాలో రహదారిపై బైఠాయించిన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బెల్లంపల్లి పట్టణంతోపాటు కాసిపేట మండల కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో రైతులను మభ్యపెడుతుందని, వెంటనే రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు.



చెన్నూరులో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బస్ షెల్టర్ ప్రారంభం

తాండూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : అచ్చపూర్ ఆటో స్టాండ్ వద్ద దివంగత మిట్ట చంద్రయ్య స్మారకార్థం ఆయన అల్లుడు ఈర్ల నారాయణ, కుటుంబీకులు బస్ షెల్టర్ నిర్మించారు. బస్‌షెల్టర్‌ను ఆదివారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మురళీదర్‌రావు ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక

దండేపల్లి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): చింతపల్లికి చెందిన గొర్ల మదుకర్-నీరజ కూతురు రిష్మిత రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది. మందమర్రి జ్యోతి బాపూలే పాఠశాలలో చదువుతున్న రిష్మిత నస్పూర్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో అండర్ 17లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్, పీడీ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం

మందమర్రి టౌన్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): దండేపల్లిలోని బీరయ్య ఆలయ నిర్మాణానికి యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ రూ.10,116 ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు.

దండేపల్లి: బీరయ్య ఆలయ అభివృద్ధికి మాజీ ఎంపీటీసీ ముత్తె నారాయణ రూ.10 వేల116 అందజేశారు.

సలాం పోలీస్

- మంచిర్యాల, కుమరంభీం జిల్లాలో 20 మంది పోలీసుల ప్రాణత్యాగం
- నేడు పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం

బెల్లంపల్లి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): సమాజంలో శాంతి భద్రతలను కాపాడడమే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహిస్తారు. 24గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటారు. దేశ సరిహద్దుల్లో సైనికులు దేశరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం అర్పిస్తారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ ప్రాణాలను అర్పిస్తున్నారు. జిల్లాలో శాంతి భద్రతలో పలువురు పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారు. నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

నేపథ్యం

1959 అక్టోబర్ 21న భారత జవాన్‌లు జమ్ముకాశ్మీర్ రాష్ట్రం లడక్ జిల్లాలోని లెహ్‌ప్రాంతంలో బందోబస్తులో ఉన్నారు. చైనా సైనికులు భారత జవాన్‌లపై దాడి చేయడంతో 11మంది జవాన్‌లో మృతిచెందారు. వారి మృతదేహాలను తీసుకువచ్చే వీలు లేకపోవడంతో జవాన్‌ల మృతదేహాలను అక్కడే ఖననం చేశారు. కుటుంబీకులు వారిని కడసారి చూపునకు సైతం నోచుకోలేదు. అసువులు బాసిన జవాన్‌ల ఆత్మలకు శాంతి కలగాలని యేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.



మందమర్రిలోని పోలీసు అమరవీరుల స్మారక స్థూపం

విధి నిర్వహణలో ఎందరో ప్రాణత్యాగం

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. 1996 జూన్ 23న సీసీసీ నస్పూర్‌కాలనీలో మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో శ్రీరాంపూర్ సీఐ చక్రపాణి, కానిస్టేబుల్ అశోక్‌లు మరణించారు. 1998లో మే28న బెల్లంపల్లిలో విధి నిర్వహణలో ఉన్న ఐడీ పార్టీ పోలీసులు శేషు, సంజీవ్‌లను మావోయిస్టులు తుపాకులతో కాల్చి చంపారు. సికాస, మావోయిస్టుల కాల్పుల్లో ఏఎస్‌ఐ సీహెచ్ మదన్‌మోహన్, హెడ్ కానిస్టేబుల్ ఎండీ జహీరుద్దీన్, కానిస్టేబుల్ సుధాకర్‌లు మృతిచెందారు. వీరితో పాటు కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 1996 నవంబర్ 15న సిర్పూరు యు పోలీస్‌స్టేషన్‌ను మావోయిస్టులు పేల్చి వేసిన ఘటనలో ఎస్‌ఐ అహ్మద్ షరీఫ్‌తో పాటు 12 మంది పోలీసులు చనిపోయారు. మందమర్రిలో పోలీసు అమరవీరుల స్తూపాన్ని నిర్మించారు.

నేటి నుంచి 31 వరకు పలు కార్యక్రమాలు

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం నుంచి ఈ నెల 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఓపెన్ హౌజ్ నిర్వహించి పోలీసు విధులు, త్యాగాలు, సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించనున్నారు. ఆన్‌లైన్‌లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నారు. డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. కానిస్టేబుల్ నుంచి ఎఎస్‌ఐ స్థాయి అధికారి వరకు పోలీసులకు వ్యాసరచన పోటీలు (సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగు పర్చడం), ఎస్‌ఐ స్థాయి నుంచి ఆపై అధికారులకు (ధృడమైన శరీరంలో ధృడమైన మనసు) వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా సబ్ డివిజన్‌లు, పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలు, అమరులకు నివాళులర్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. పోలీసు కళాబృందాలతో ఈ నెల 31 వరకు ప్రధాన కూడళ్ల వద్ద కళాజాత చేపట్టనున్నారు.

అమరుల ఆశయాలను కొనసాగించాలి : భాస్కర్, డీసీపీ ,మంచిర్యాల



శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తాం. పది రోజుల పాటు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతాం. పాఠశాల, కళాశాల విద్యార్థులు ఆన్‌లైన్‌లో నిర్వహించే వ్యాసరచన, షార్ట్‌ఫిల్మ్‌లో పాల్గొని ప్రతిభ చాటాలి. జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందిస్తాం. అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం.

హత్తినిలో వైద్యశిబిరం

దహెగాం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని హత్తిని గ్రామంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు సహకారంతో ఇషా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీవైద్య నిపుణురాలు డాక్టర్‌సుజాత, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్వాయి యువ సేనసభ్యులు శంకర్‌గౌడ్, రాకేష్, శ్రీకాంత్, వినోద్‌కుమార్, సతీష్, రాజాగౌడ్, రవిగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరంతో యువకుడి మృతి


అంజన్న(ఫైల్)

బెజ్జూరు, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన వడ్గూరి అంజన్న(18) అనే యువకుడు ఆదివారంరాత్రి జ్వరంతో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వారుతెలిపిన వివరాల ప్రకారం... నాలుగైదు రోజులుగా అంజన్న జ్వరంతో బాధపడుతున్నాడు. చికిత్స కోసం కాగజ్‌నగర్‌కు తరలించగా అక్కడివైద్యుల సూచనమేరకు కరీంనగర్‌కు తరలించి చికిత్స చేయిస్తుండగా ఆదివారం రాత్రి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్‌కు అడుగులు

- క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతున్న అధికారులు
- జిల్లాలో 3700వేల దరఖాస్తులు
- కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 1800దరఖాస్తులు
- ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 1600దరఖాస్తులు
- త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు


ఎల్ఆర్ఎస్ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి(ఫైల్)

కాగజ్‌నగర్ టౌన్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): అనుమతులు లేనిలేఅవుట్లు, భూములను క్రమబద్ధీకరించేందుకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)పై ప్రత్యేకదృష్టిపెట్టి త్వరగా పూర్తిచేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీతోపాటు మండల స్థాయిలో అధికారులు ఆయాబృందాలతో సర్వే చేపడుతున్నారు. అదనపుకలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లాతో కలిసి పలుసార్లు సమీక్ష చేపట్టి, పరిశీలించారు. ఎల్ఆర్ఎస్-2020 పథకంలో అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులను రికార్డులు చూసి, సదరు ప్లాట్లమ్యాప్, తదితర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రతీదరఖాస్తును పరిశీలిస్తున్నారు. నిషేధిత, ప్రభుత్వభూముల, చెరువు శిఖం, వాగులకు సంబంధించిన భూముల రికార్డులను, డాక్యుమెంట్లను పరిశీలించి సర్వేప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు.

జిల్లాలో వేలాది దరఖాస్తులు

వార్డు, గ్రామపంచాయతీ అధికారులు ఎల్ఆర్ఎస్ అర్జీలు తనిఖీ చేపట్టేందుకు ఇప్పటికే అన్నివిభాగాల అధి కారులకు బాధ్యతలు అప్పగించారు. జిల్లాస్థాయిలో 3700దరఖాస్తులు రాగా, ఇందులో కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 1800, ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 1600దరఖాస్తులు వచ్చాయి. అలాగే మిగితా గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులను కలుపుకుంటే 3700 దరఖాస్తులు వచ్చాయి. వీటిని స్క్రూటినీ చేస్తున్నారు. మూడు నెల లుగా ప్రభుత్వం దీనిపై ప్రత్యేకచొరవతో పని చేస్తోంది. దీంతో ఏళ్లుగా ఉన్న పెండింగ్ పనులకు మోక్షం కలిగినట్లయ్యింది. రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్, పంచాయతీ, తదితరశాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి ఈ సర్వేలను పకడ్బందీగా చేస్తు న్నారు. లేఅవుట్ అనుమ తులులేని వెంచర్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ఎల్ఆర్ఎస్ స్కీంను గత ప్రభుత్వం ప్రవేశపెట్టినా పూర్తి చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం తిరిగి ఎల్ఆర్ఎస్‌కు తుదిరూపు తెచ్చి అందరికీ న్యాయం చేయాలని చూస్తోంది. దరఖాస్తు దారులు అనధికార లేఅవుట్లు, వెంచర్లు క్రమబద్ధీకరిం చేందుకు వీలు పడుతుందని అర్జీలు సమర్పించారు. కానీ అప్పటి నుంచి పెండింగ్‌లో ఉండగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేవాలి వ్వడంతో దరఖా స్తుదా రుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. అయితే ప్రక్రియ పూర్తి అయితే గాని ఫలితాలు ఎలా ఉండేది తెలియదని పలువురు పేర్కొంటున్నారు.

క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతున్నాం..



ఎల్ఆర్ఎస్ ప్రక్రియ కోసం వచ్చిన దరఖాస్తుల విషయంలో విచారణ జరుపుతున్నాం. దాదాపు పూర్తి స్థాయికి వచ్చింది. తాము సేకరించిన నివేదికలను ఉన్నతాధికారుకు పంపిస్తాం.

-అంజయ్య, మున్సిపల్ కమిషనర్

క్రైం కార్నర్

స్కూల్ బస్సు ఢీకొని వ్యాపారికి గాయాలు

నస్పూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ కాలనీ సమీపంలో జాతీయ రహదారిపై స్కూల్ బస్సు ఢీకొన్న ప్రమాదంలో చిరు వ్యాపారి గాడిపల్లి శ్రీనివాస్‌కు గాయాలయ్యాయి. మంచిర్యాల పట్టణం అశోక్ రోడ్డులో నివాసం ఉండే శ్రీనివాస్ అంబేద్కర్ కాలనీ ఎదురుగా చెట్టుకింద బ్యాగుల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. శనివారం సాయంత్రం వ్యాపారం ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటి వెళుతుండగా వెనుక నుంచి స్కూల్ బస్సు వచ్చి ఢీకొంది. వెంటనే అతడిని మంచిర్యాల ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుగుణాకర్ తెలిపారు. బస్సు సరైన ఫిట్‌నెస్ లేకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

హాజీపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): గుడిపేట లిక్కరు గోదాం ఎదుట ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. మంచిర్యాల నుంచి లక్షెట్టిపేట వైపు వెళ్తున్న కారు డ్రైవర్ అజాగ్రత్తగా నడపుతూ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న వ్యక్తి కింద పడి గాయాలు కాగా సమాచారం అందుకున్న ఎస్‌ఐ సురేష్ అక్కడకు చేరుకుని క్షతగాత్రున్ని 108 వాహనంలో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వీధికుక్కల దాడి : 9మందికి గాయాలు

కాగజ్‌నగర్ టౌన్, అక్టోబరు 20: పట్టణంలోని రిక్షాకాలనీ, బస్ స్టేషన్ ఏరియా, లారీచౌరస్తా, నౌగాంబస్తీలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధికుక్కల దాడిలో ఆదివారం 9మంది గాయపడ్డారు. వీరిలో రిక్షాకాలనీకి చెందిన షబానాబేగంకు తీవ్ర గాయాలయ్యాయి. గతనెలలో 10 మందికి పైగా కుక్క కాటుకు గురయ్యారు. ఆదివారం మండలంలోని రాంనగర్, డాడానగర్, కోసినితోపాటు పట్టణంలోని పలుకాలనీల్లో కుక్కలు వీరవిహారం చేశాయి. ఆదివారం గాయపడ్డ 9మంది సీహెచ్‌సీలో చికిత్సలు పొందారు. పట్టణంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపించారు.

గుప్తనిధుల తవ్వకాలకు పాల్పడుతున్న పలువురి అరెస్టు

జైపూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందారం గ్రామంలో గుప్తనిధుల తవ్వకాలకు పాల్పడుతున్న పలువురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ శ్రీధర్ పేర్కొన్నారు. ఇందారం గ్రామంలో సత్యనారాయణ హోటల్ నిర్వహించే సాంబయ్య ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున గుప్తనిధుల తవ్వకాలు చేపడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి పలువురిని అరెస్టు చేశామన్నారు. ఇందారం గ్రామానికి చెందిన వెన్న రాజేష్, వెంకటి, కాళ్ల కొమురయ్య, బద్దెల ప్రసాద్, వెన్న కుమార్, శ్రీరాంపూర్ ఆర్కే6కి చెందిన ఐలయ్య, కుమరంభీం జిల్లా రెబ్బెన మండలం సోనాపూర్ చెందిన కొమురం గంగు, అర్క భీం, సిడాం తిరుపతి, సిడాం రమేష్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇందారం గ్రామానికి చెందిన రాజేష్, కుమార్‌లు గుప్తనిధుల తవ్వకాలపై కుమరంభీం జిల్లా వారిని సంప్రదించగా వారు ఇక్కడకి వచ్చి తవ్వకాలు చేపట్టినట్లు తెలిపారు. గడ్డపార, తట్ట, పారను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ప్రజల రక్షణే పోలీసుల లక్ష్యం


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ నరేందర్

దండేపల్లి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల రక్షణే పోలీసుల లక్ష్యమని సీఐ అల్లం నరేందర్ అన్నారు. గూడెం వడ్డెర కాలనీలో ఆదివారం తెల్లవారుజామున కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. వాహనదారులు నిబంధనలు పాటించాలన్నారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యమన్నారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సరైన పత్రాలు లేని 16 వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్‌ఐలు ఉదయ్‌కిరణ్, సతీష్, రామయ్య , పోలీసులు పాల్గొన్నారు.


తిర్యాణిలో రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు


కెరమెరిలో..


వాంకిడిలో..

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల నిరసన

ఆసిఫాబాద్ రూరల్/తిర్యాణి/కెరమెరి/వాంకిడి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతు భరోసాపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం ఆపార్టీనాయకులు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవలక్ష్మీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రైతులకు కాంగ్రెస్ ఇచ్చినహామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతుభరోసాపై మంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏహామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. రైతులకు అండగా ఉంటామని రైతు ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. దానికితోడు రైతుభరోసా నిధులు విడుదల చేయలేదన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు యాసంగి సీజన్‌వరకు పంటవివరాలను సేకరించి రైతుభరోసా వేస్తామని ప్రకటించడం రైతులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయడమేనని అన్నారు. పేద ప్రజలకు వచ్చే అనేకపథకాల్లో కోతపెట్టారని ఆరోపించారు. బాలింతలకు ఉపయోగకరంగా ఉండే కేసీఆర్ కిట్, రక్తహీనత నివారించే న్యూట్రిషన్‌కిట్, రైతుబీమా, కల్యాణ లక్ష్మీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆర్టీసీకార్మికుల విలీనం, ప్రభుత్వఉద్యోగుల పీఆర్సీ ఇలా అనేక సంక్షేమ పథకాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆరోపించారు. ప్రభుత్వపాఠశాలల్లో తాము ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని కొనసాగించాలన్నారు.


ఆసిఫాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి


రెబ్బెనలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

క్షేత్ర పర్యటనలో శిక్షణ బీట్ అధికారులు


బెజ్జూరు రేంజ్ అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ట్రైనీ ఎఫ్‌బీవోలు

బెజ్జూరు/పెంచికలపేట, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): దూలపల్లి ఫారెస్టు అకాడమిలో శిక్షణ పొందుతున్న 35మంది శిక్షణబీట్ అధికారులు ఆదివారం బెజ్జూరు, పెంచికలపేట అటవీ ప్రాంతంలో అకాడమిక్ కోర్సు అసిస్టెంట్ డైరెక్టర్ స్వరూపరాణి ఆధ్వర్యంలో క్షేత్రపర్యటన చేశారు. కుశ్నపల్లిలో రాముడు, భీముడు టేకుచెట్లు, బేస్ క్యాంపులను, పెంచికలపేటరేంజ్ పరిధిలోగల పాలరాపుగుట్టలను పరిశీలించారు. ఇక్కడి అటవీప్రాంత విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. సహజమైన అడవులు, వాటివల్ల మానవాళికి కలిగేలాభాలపై తెలుసుకున్నారు.

వర్షాల కోసం గ్రామదేవతలకు పూజలు

పెంచికలపేట/దహెగాం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): నెల రోజులుగా వర్షాలు లేక మండలంలో వరి, మిరప, పత్తి తదితర పంటలు ఎండి పోతు న్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం పెంచికలపేట మండలం ఎల్కపల్లిలో పోచమ్మకు జలాభిషేకం చేశారు. దహెగాం మండలం బొప్పారం భీమన్న ఆలయాల్లో బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి ఆలయ ఆవరణలో బోనాలు నిర్వహించి మొక్కులు సమర్పించారు.


పెంచికలపేటలో బోనాలతో ఆలయానికి వెళ్తున్న గ్రామస్థులు

పడకేసిన పారిశుధ్యం

- పేరుకుపోతున్న చెత్తాచెదారం
- పూడిక తీయక డ్రైనేజీలు అస్తవస్తం


ఇండ్ల మధ్యలో పేరుకుపోయిన చెత్తాచెదారం

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టూటౌన్ ప్రాంతంలో పారిశుధ్యం పడకేసింది. భగత్‌నగర్, గోపాల్‌వాడ, వేములబస్తీ, దొరగారిపల్లె, రాజీవ్‌నగర్, అశోక్‌రోడ్డు, తిలక్‌నగర్, చున్నంబట్టివాడ, తదితర వార్డుల్లో ప్రధాన కూడళ్లు, ఇండ్ల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారుతోంది. పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాల్సిన మున్సిపల్ సానిటరి విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు. చెత్తను రోజు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. తడి, పొడి చెత్తను సేకరించేందుకు మున్సిపాలిటీ ట్రాలీలు కొన్ని ప్రాంతాలకు వెళ్లకపోవడంతో ప్రజలు చెత్తాచెదారాన్ని పరిసరాల్లో పడేస్తున్నారు. దీంతో అపరిశుభ్రమైన వాతావరణం ఏర్పడటంతోపాటు దోమలు, ఈగలు వృద్ధి చెంది అనారోగ్యాలకు కారణమవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీల పూడికతీత పనులను సక్రమంగా చేయకపోవడంతో డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి చిన్నపాటి వర్షాలకే మురుగు నీరంతా రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పం దించి టూటౌన్ ప్రాంతంలో పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

కాసిపేట (ఆంధ్రజ్యోతి) : పల్లంగూడలో పారిశుధ్యం పడకేసింది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ, చేతి పంపుల వద్ద పిచ్చి మొక్కలు పెరిగాయి. పారిశుధ్యం లోపించినా పట్టించుకునే వారే లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు పారిశుధ్య పనులను పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.

బెల్లంపల్లి, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 9వ వార్డులో మురుగు కాలువ మద్యం సీసాలతో నిండిపోయింది. కొన్ని రోజులుగా మందుబాబులు మద్యం సీసాలను మురుగు కాలువల్లో పడేస్తున్నారు. దీంతో మురుగునీరు పారకపో వడంతో దుర్గంధం, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.


మద్యం సీసాలతో ఉన్న మురుగు కాలువ



వెంటనే స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేయాలి

మందమర్రి టౌన్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో గెలిచిన సంఘం ఏఐటీ యూసీతో స్ట్రక్చర్ సమావేశాలు వెంటనే ఏర్పాటు చేయాలని సీఐటీయూ బ్రాంచి కార్యదర్శులు వెంకటస్వామి, అల్లి రాజేందర్, రామగిరి రామస్వామి పేర్కొన్నారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఇంతవరకు కార్మికసమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. రక్షణకు సంబంధించి సమావేశాలు ఏర్పాటు చేసేలా యాజమాన్యంపై ఒత్తిడి తేవాలన్నారు. మందమర్రికి సంబంధించి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పిల్లల వైద్యనిపుణులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏరియాలోని గనులకు వెళ్లేదారులు సరిగా లేక ప్రమాదాలకు గురవుతున్నారని, మెరుగైన రోడ్డు సౌకర్యాలతో పాటు విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

ఏరియాలో నూతన కమిటీల ఏర్పాటు

మందమర్రి టౌన్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాలోని గనుల, డిపార్టుమెంట్ల నూతనకమిటీల ఎంపికప్రక్రియ చేపట్టామని ఐఎన్టీయూసీ కేంద్రకమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవిభూమయ్య తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గనుల, డిపార్టుమెంట్ల నాయకులకు దిశానిర్దేశం చేస్తున్నామన్నారు. శాంతిఖని, కాసిపేట2, వర్క్‌షాపు, కేకే5గని, కేకే1 సీఎస్‌సీ, కేకే1 డిస్పెన్సరీలలో యూనియన్‌బాస్‌లతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే యూనియన్ పారిశ్రామిక సంబంధాలతోపాటు ఇతర అంశాలకు సంబంధించి నాయకుడు జనక్‌ప్రసాద్ నేతృత్వంలో శిక్షణ తరగతులు చేపడ తామని చెప్పారు.

యాక్టింగ్ మస్టర్ల ప్రాతిపదికన ప్రమోషన్లు ఇవ్వాలి


జీఎంకు వినతి పత్రం ఇస్తున్న గుర్తింపు సంఘం నాయకులు

మందమర్రి టౌన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): యాక్టింగ్‌మస్టర్లు ఉన్న కార్మికులందరికీ ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ ఆదివారం మందమర్రి జీఎం దేవేందర్‌కు గుర్తింపుసంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బ్రాంచికార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ ప్రమోషన్‌కు సంబంధించి సెప్టెంబర్‌కు యాక్టింగ్‌మస్టర్లు నిండని కారణంగా కొన్నిపోస్టులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీనివల్ల కార్మికులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రమోషన్‌కు సంబంధించి బ్యాక్‌లాగ్ కాకుండా మార్చి వరకు యాక్టింగ్‌మస్టర్లను కూడా పరిగణలోకి తీసుకొని ప్రమోషన్ ఇచ్చేవిధంగా చూడాలన్నారు. సపోర్టుమెన్, టింబర్‌మెన్, ఇతర క్యాటరీలలో మస్టర్లు కలిగి ఉన్నవారు అధికంగా ఉన్నారని, చాలా మంది కార్మికులు తమకు వెల్లడించారని, ఈ విషయాన్ని తమదృష్టికి తీసుకువచ్చారని, దీనిపై జీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దాగం మల్లేష్, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులను వెంటనే ప్రకటించాలి..

శ్రీరాంపూర్: సింగరేణివ్యాప్తంగా పదోన్నతులు వెంటనే ప్రకటించాలని సింగరేణికోల్‌మైన్స్ కార్మికసంఘ్(బీఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్‌చేశారు. శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఆర్థికసంవత్సరం జూన్‌లో ప్రకటించే పదోన్నతులను ఇప్పటికీ ప్రకటించకపోవడం సరికాదన్నారు. దీనివల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జనరల్‌మజ్దూర్ కార్మికులు వివిధట్రేడ్లకు సంబంధించి ఏళ్లతరబడి యాక్టింగ్‌చేస్తున్నారని, యాజమాన్యం ఉద్దేశపూర్వకంగానే వీరికి సమయానుకూలంగా పదోన్నతి కల్పించడం లేదని ఆరోపించారు. కోల్‌కట్టర్, ట్రామర్, హాలర్ ఆపరేటర్, పంప్ ఆపరేటర్, రూఫ్ బోల్టింగ్, సపోర్ట్‌మెన్, లైన్‌మెన్, ఫ్యాన్ ఆపరేటర్లు, సర్ఫేస్ ట్రామర్, తదితర కార్మికులకు ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి, ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, ఐలవేని శ్రీనివాస్, నాయకులు గూడశ్రీకాంత్, చారి, భూంపల్లి రమేష్, బోయిన మల్లేష్, గోళ్ల మహేందర్, గోనె రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



గుహల వద్ద నీటి గుండాలు

గుహల్లో కొలువైన సిద్ధేశ్వరుడు

సిద్ధేశ్వర గుహలో శివలింగం

సిద్ధేశ్వర గుహ ప్రాంతం

చారిత్రక నేపథ్యం..

ప్రకృతి సౌందర్యం

- ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న సిద్ధేశ్వరుడు
- పర్యాటక కేంద్రంపై పాలకుల నిర్లక్ష్యం

చుట్టూ దట్టమైన అటవీప్రాంతం.. ఎతైన గుట్టలు.. దారి పొడవున ఏపుగా పెరిగిన పెద్దపెద్ద చెట్లు.. పక్షుల కిలకిలరావాలు.. అన్ని కాలాలు నీరందించే నీటి గుండాలు.. భీముడి పాదముద్రలు.. సిద్దయ్య దేవుడి సొరంగ మార్గం.. అందమైన ప్రకృతి.. ఆహ్లాదకర వాతావరణం.. ఇది ఈ ప్రాంత భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లుతున్న సిద్దేశ్వర గుహల ప్రత్యేకత. ఎన్నో వింతలు, మరెన్నో విశేషాలతో నిండిన ఈ ప్రాంతం సందర్శకులను ఇట్టే ఆకర్షిస్తుందనడంలో సందేహం లేదు.

బెజ్జూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే సిద్ధేశ్వర గుహలు ప్రకృతి ప్రేమికులను ఇట్టే ఆకర్షిస్తాయి. పచ్చని అడవులు, ఎత్తైన కొండల మధ్య నెలకొన్న ఈ గుహలను వీక్షించేందుకు ప్రతినిత్యం వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు వస్తుంటారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ ప్రాంతం చూడదగ్గ ప్రాంతంగా ఉంటుంది. ఎత్తైన కొండల మధ్య నెలకొన్న గుహల్లో స్వయం భువుగా వెలిసిన సిద్ధేశ్వరుడుని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరతాయన్నది ఇక్కడి భక్తుల నమ్మకం. వర్షాలు సక్రమంగా కురవని పక్షంలో ఈ ప్రాంతవాసులు సిద్ధేశ్వరుడికి మొక్కులు చెల్లించినట్లయితే సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండతాయని ఈ ప్రాంతవాసుల నమ్మకం.



ప్రాంత విశిష్టత...

బెజ్జూరు మండల కేంద్రానికి 12కిలోమీటర్ల దూరంలో దట్టమైన అటవీ ప్రాంతంలో రమణీయ ప్రకృతి సౌందర్యాల మధ్య గుహలు నెలకొని ఉన్నాయి సిద్ధేశ్వర గుహలు. ద్వాపర యుగంలో పాండవులు అరణ్యవాసం చేసిన సమయంలో ఈప్రాంతం గుండా వెళ్లుతూ కొద్దిరోజులు ఇక్కడే గడిపినట్లు చరిత్రకారులు చెబుతారు. ఆ సమయంలో ఇక్కడ బసచేసిన పాండవులు అటూ ఇటూ తిరుగుతున్న సమయంలో నల్లని రాళ్లపై ఏర్పడిన భీముని పాదాలు నేటికీ స్పష్టంగా దర్శనమిస్తున్నాయి. అంతే కాకుండా సిద్ధేశ్వర గుహల వద్ద సొరంగమార్గం ద్వారా కాశీకి చేరుకోవచ్చని ఈ ప్రాంతవాసులు చెబుతుంటారు. కాలక్రమేనా సొరంగమార్గం పూర్తిగా మూసుకుపోయింది. ప్రతిఏటా దసరా సీజన్‌లో ఇక్కడికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, సందర్శకులు వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటారు. ముందుగా ఇక్కడికి వచ్చే భక్తులు భీముని పాదాలను దర్శించుకున్న అనంతరం సిద్ధేశ్వరునికి పూజలు చేస్తారు. ఇక్కడికి వచ్చే భక్తులు రాత్రి బసచేసి భజనలు చేస్తూ వనభోజనాలు సైతం చేస్తారు. చుట్టు పక్క ప్రాంతాల ప్రజలు గ్రామంలోని వారందరు ఒకేసారి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

భక్తుల కొంగు బంగారం సిద్ధేశ్వరుడు..

సిద్ధేశ్వర దేవుడుగా పిలువబడుతూ ఎంతో మంది భక్తులకు కొంగుబంగారంగా మారి కోరిన కోరికలను తీరుస్తున్నాడు. ఈ ప్రాంతానికి బెజ్జూరు మండలవాసులే కాకుండా కౌటాల, దహెగాం, కాగజ్‌నగర్ ప్రాంతాల నుంచి కూడా భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు. ఇక్కడ నెలకొన్న సిద్ధేశ్వరుడితో పాటు శివలింగం వద్ద పూజలు చేస్తారు. వర్షాకాలం వివిధప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో ఈ ప్రాంతం సందడిగా ఉంటుంది.

తాగునీటికి గుండాలు..

సిద్ధేశ్వర గృహల వద్దకు వచ్చిన భక్తులు పక్కనే నీటిగుండాల వద్ద నీటిని తాగుతారు. ఇక్కడి దర్శనానికి వచ్చిన భక్తులు ఇక్కడే వంట కార్యక్రమాలు చేసి తింటుంటారు. వీరు గుండాల్లో ఉన్న నీటిని మాత్రమే ఉపయోగిస్తారు. నీటి గుండాల వద్ద ఏమరపాటుగా ఉంటే ప్రమాదాలు సంభవిస్తాయి. నీటి గుండాలు చాలా లోతుగా ఉంటాయి. కాబట్టి ఇక్కడికి వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉంటారు. వేసవి కాలంలో సందర్శించే భక్తులకు మాత్రం నీటి కోసం కొంత ఇబ్బందులు పడాల్సిందే.

కాలినడకే శరణ్యం..



సిద్ధేశ్వర గుహలోని కాశికి వెళ్లె సొరంగ మార్గం

సిద్ధేశ్వర గుహలు దట్టమైన అటవీప్రాంతంలో ఉండడంతో సరైన రోడ్డు సదుపాయం లేక భక్తులు ఈ ప్రాంతానికి కాలినడకనే వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడికి చేరుకోవాలంటే బెజ్జూరు మండల కేంద్రానికి చేరుకుని అటవీప్రాంతంలో కాలిబాటలో 12కిలోమీటర్లు నడిచి చేరుకోవచ్చు. మరోమార్గం లోడ్‌పల్లి గ్రామం నుంచి కూడా చేరుకోవచ్చు. అయితే ఈ ప్రాంతానికి వెళ్లాలనుకునే భక్తులు ఎక్కువగా అటవీ ప్రాంతం గుండా గుంపులు గుంపులుగా అటవీఅందాలను తిలకిస్తూ కాలినడకన చేరుకుంటారు.

ఆదరణ కరువు..

ఇంత చారిత్ర విశేషాలు ఉన్న ఈప్రాంతం అభివృద్ధి పట్ల పాలకులు నిర్లక్ష్యం వహించడం భక్తులను కలిచివేస్తోంది. ఈ ప్రాంతం భక్తులను ఆకర్షిస్తుండడంతో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దినట్లయితే రోడ్డు సదుపాయం కలిగే అవకాశం ఉంది. అటవీప్రాంతంలో ఉండడం వల్ల భక్తులు కాలినడక వెళ్లాల్సి ఉంటుంది. దీంతో భక్తులకు ఇబ్బంది తప్పడం లేదు. భక్తుల నమ్మకాన్ని చూరగొన్న ఈ ప్రాంతాన్ని అభివృద్ధిపరిచి పర్యాటకప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. ఈ ప్రాంతం పూర్తిగా అటవీప్రాంతంలో ఉండడంతో అటవీశాఖాధికారులు ప్రత్యేకశ్రద్ధ వహించి అభివృద్ధి చేయాలని సందర్శకులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక ప్రదేశాలపై దృష్టిసారించినట్లయితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చెలరేగిపోతున్న అల్లరి మూకలు

5వపేజీ తరువాయి

మంథని సమీపంలో జరిగిన న్యాయవాద దంపతుల హత్య కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న కుంట శ్రీనివాస్ అనే వ్యక్తి పాల్గొనడం ప్రకంపనలు సృష్టించింది. అతనితోపాటు పాల్గొన్న పలువురు వ్యక్తులకు నేర చరిత్ర ఉండటంతో స్థానికంగా సంచలనం సృష్టించింది.

● ఈ నెల 14న రాత్రి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసా గర్‌రావు ఇంటిలోకి ముగ్గురు ముసుగు ధరించిన వ్యక్తులు కత్తులతో చొరబడ్డారు. వాచ్‌మన్ అడ్డుపడటం తో అతనిపై దాడి చేసి పరారయ్యారు.

దాడులు.. ప్రతి దాడులు...

- క్షణికావేశంతో ఒకరిపై ఒకరు దాడులు
- గంజాయి, మద్యం మత్తులో విచక్షణ కోల్పోతున్న వైనం
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న శాంతిభద్రతలు



కళాశాల ఆవరణలో విద్యార్థులను చితకబాదుతున్న యువకులు (ఫైల్)

బెల్లంపల్లి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న దాడుల ఘటనలను పరిశీలిస్తే కొన్ని క్షణికావేశంలో జరుగుతుండగా మరికొన్ని ఆస్తి, భూ తగాదాలతో చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా భూములకు సంబంధించిన దాడుల విషయంలో తండ్రీ కొడుకులు, అన్నదమ్ములు, మామ అల్లుళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవలు దాడులకు దారి తీస్తూ క్షణికావేశంలో ఏకంగా వారి ఆత్మీయులనే అంతమొందిస్తున్నారు.

● గంజాయి, మద్యం మత్తులో పెరుగుతున్న దాడులు

జిల్లా కేంద్రంతోపాటు పలు పట్టణాల్లో కొందరు గ్యాంగ్‌లుగా ఏర్పడి రౌడీలుగా ప్రవర్తిస్తున్నారు. ఏ చిన్న గొడవ జరిగినా ఫోన్ ద్వారా స్నేహితులు, అనుచరులకు సమాచారం అందించడంతో వారందరూ దాడులకు పాల్పడుతున్నారు. కత్తులు, గొడ్డళ్ల వంటి మారణాయుధాలను సైతం వాడుతున్నారు. గంజాయి, మద్యం మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి నెలకొంటుంది. ప్రధానంగా యువత తెలిసీ తెలియని వయస్సులో పెడదారి పడుతుంది.

● రాజకీయ కక్షలతో దాడులు...

రాజకీయ కక్షలతో దాడులు జరుగుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరిపై ఒకరు సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆరోపణలు చేసుకోవడంతో చివరకు దాడులు చేసుకునే పరిస్థితి నెలకొంటుంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తమను ఇబ్బందులకు గురి చేశారని, ప్రస్తుతం తామే అధికారంలో ఉన్నామని పాత కక్షలతో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. జిల్లా వ్యాప్తంగా పోలీసులు నేరచరిత్ర ఉన్న 1470 మందిని బైండోవర్ చేయగా, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్నప్పటికీ దాడులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● ఇటీవల జిల్లాలో జరిగిన దాడులు కొన్ని...

బెల్లంపల్లి సుభాష్‌నగర్‌లో వినాయక నిమజ్జనం సమయంలో డీజే వాడవద్దని పోలీసులు సూచించగా నలుగురు వ్యక్తులు ఎస్‌ఐ, సిబ్బందిపై దాడికి యత్నించారు.

● బెల్లంపల్లిలో వినాయక నిమజ్జన సమయంలో పాత కక్షలతో ఇద్దరు వ్యక్తులు ఓ యువకుడిపై తల్వార్‌తో దాడి చేశారు. వారం రోజుల క్రితం యువకులు మద్యం మత్తులో విచక్షణ రహితంగా గ్యాంగ్‌లుగా ఏర్పడి దాడి చేయగా ఈ దాడిలో ఓ యువకుడి రెండు కిడ్నీలు పాడైపోయాయి.

● బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుడిపై పాత కక్షలతో కాంగ్రెస్ నాయకులు గొడ్డళ్లతో దాడి చేశారు.

● బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి అతని స్నేహితులకు ఫోన్ ద్వారా గొడవ జరుగుతుందని సమాచారం ఇవ్వడంతో 50 మందికి పైగా యువకులు కళాశాల వద్దకు వచ్చి గొడవ పడ్డారు.

● హాజీపూర్ వైస్ ఎంపీపీపై కాంగ్రెస్ కార్యకర్తలు ఇనుప రాడ్లతో దాడికి పాల్పడ్డారు. పాత కక్షలు మనసులో పెట్టుకుని దాడికి పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

విమలాశాంతి పురస్కారం అందుకున్న రాజేశ్వర్‌రావు



పురస్కారం అందుకుంటున్న రాజేశ్వర్‌రావు

లక్షెట్టిపేటరూరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణానికి చెందిన లేదాళ్ల రాజేశ్వర్‌రావు విమలాశాంతి కవిత పురస్కారం 2024ను ఆదివారం అందుకున్నారు. విమలాశాంతి సాహిత్య సాంస్కృతిక సేవా సమితి వారు యేటా అందించే విమలా స్మారక విమలాశాంతి కవిత పురస్కారం ఈ యేడు రాజేశ్వర్‌రావు రచించిన 'అమ్మకు ఓ జత చెప్పులు కొనాలి' అనే కవిత సంపుటి ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురంలో జరిగిన సభలో సమితి అధ్యక్షుడు శాంతినారాయణ చేతుల మీదుగా రాజేశ్వర్‌రావు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు కవులు, రచయితలు గాయత్రి, రవీంద్ర, శ్రీనివాస్, తిరుపతి, రవీందర్, మల్లేశం, జయ, భారతిలు అభినందించారు.

పోచమ్మకు ఎదురుకోలుపు



పోచమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు

తాండూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : అచ్చలాపూర్ పంచాయతీలోని కొమ్ము గూడెంలో పోచమ్మతల్లి విగ్రహం ప్రతిష్టించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆదివారం పోచమ్మతల్లికి ఎదురుకొలుపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీదర్‌రావు దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ గుడి వద్ద బోర్‌వెల్ వేయిస్తానని, ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం చేస్తానని, ఇందుకు గ్రామస్తులందరు సహకరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యాపారులకు స్టాళ్ల కేటాయింపు



డ్రా తీస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

బెల్లంపల్లి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో నిర్మించిన కూరగాయల మార్కెట్ భవనంలో వ్యాపారులకు ఆది వారం స్టాళ్లను కేటాయించినట్లు మున్సి పల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో 108 లబ్ధిదారులకు డ్రా పద్ధతిన స్టాళ్ల కేటాయించామన్నారు. లబ్ధిదారుల జాబి తాను మార్కెట్ భవనం వద్ద ఏర్పాటు చేశామన్నారు. స్టాళ్ల కేటాయించిన వ్యాపారులు భవనం లోపల మాత్రమే విక్రయించాలని, ఎవరైనా బయట విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. రోడ్డు పక్కన కూ రగాయలు విక్రయిస్తే రూ.వెయ్యి జరిమానా విధించి సామగ్రిని జప్తు చేస్తామన్నారు. మార్కెట్ భవనంలో స్టాల్లు కావాలంటే మరో 46 మంది వ్యాపారులకు అవకాశం ఉందని, రూ. 5వేల డిపాజిట్‌చేసి నెలకు రూ.వెయ్యి అద్దె చెల్లించాల్సి ఉంటుందని ఈనెల 22 వరకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కౌన్సిలర్లు కొమ్ము సురేష్,అప్సర్, అశోక్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి హోమం

నస్పూర్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): హౌజింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మి గణపతి దేవాలయంలో ఆదివారం సంకటహర చతుర్థి పురస్కరించుకుని స్వామి వారికి 108 కిలోలతో మహా శర్కరాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు గంగవరపు వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. చంద్ర దర్శనం అనంతరం అన్నదానం నిర్వహించామని ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రావు తెలిపారు.



హోమంలో పాల్గొన్న భక్తులు

ఆకట్టుకుంటున్న పెంకుటిళ్లు

- కోస్టల్ స్టైల్‌లో ఇండ్ల నిర్మాణం
- పాత గూనతో ఇంటి పైకప్పు
- తక్కువ ఖర్చుతో అందంగా ముస్తాబు

గూన, పెంకుటిళ్లు ప్రస్తుతం కనుమరుగయ్యాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా బహుళ అంతస్తుల కాంక్రీటు నిర్మాణాలు వెలుస్తున్నాయి. అయితే నెన్నెల మండలం ఘన్‌పూర్‌లో ప్రత్యేక నిర్మాణ శైలితో కట్టిన పాతతరం గూన ఇండ్లు అందరిని ఆకట్టుకొంటున్నాయి. తక్కువ ఖర్చుతో పర్యావరణ హితమైన గృహాలు నిర్మించారు. ప్రకృతి ఒడిలో ఒదిగి పోయినట్టుండే గూన ఇళ్ల అందాలు ఈ ప్రాంతానికి వచ్చిపోయే వారి మనసునూ దోచేస్తున్నాయి.

అభిరుచి



ఘన్‌పూర్‌లో నూతనంగా నిర్మించిన గూన ఇళ్లు

నెన్నెల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఘన్‌పూర్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు పంజాల ప్రకాష్‌గౌడ్, సాగర్‌గౌడ్‌లు సొంత అభిరుచితో స్వగ్రామంలో అందమైన ఇళ్లను పక్కపక్కనే నిర్మించుకున్నారు. ప్రకాష్‌గౌడ్ పెద్ద కొడుకు సాయిరాంగౌడ్ బెంగుళూరులో టెంపుల్ ఆర్కిటెక్చర్‌గా పని చేస్తున్నారు.

ఆయన పర్యవేక్షణలోనే సుందరమైన గూన ఇళ్లను నిర్మించారు. ఈ ఇళ్ల నిర్మాణ శైలి కోస్టల్ స్టైల్ (లూఫాకార నిర్మాణ శైలి) అని సాయిరాం చెప్పారు. సముద్రతీర ప్రాంతాల్లో, ఎక్కువగా కేరళలో ఇలాంటి నిర్మాణాలు ఉంటాయి. పాత, కొత్త తరాన్ని ఆకట్టుకునేలా ఉన్న ఇలాంటి ఇళ్లనే గ్రామంలో కట్టాలని నిర్ణయించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పనివాళ్లను రప్పించి ఇళ్లను అందంగా తీర్చిదిద్దారు. ఇంట్లోకి గాలి, వెలుతురు ధారళంగా వస్తూనే వేసవిలో చల్లగా, చలికాలంలో వెచ్చగా ఉండడం ఈ ఇళ్ల ప్రత్యేకతగా చెప్పారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించి గాలి, వెలుతురు సహజంగా వచ్చేలా పై కప్పు నిర్మించారు. ఖర్చుల ఆదా కోసం పాత ఇళ్ల బెంగుళూరు గూన (టైల్స్)ను సేకరించి వాటిని శుభ్రం చేసి వాడారు. వరండాలో రాతి స్తంభాలు, ఫ్లోరింగ్ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని కోటప్పకొండ నుంచి తెప్పించిన గ్రానేటును వాడారు. ఎక్కువ నున్నగా లేకుండా నలుపు రంగులో ఉండే గ్రానేట్ వాడటంతో చల్లదనం ఉంటుందని పేర్కొన్నారు. స్థానికంగా లభించే మేలురకమైన టేకు కలపతో తలుపులు, దర్వాజాలు తయారు చేయించారు. స్థానిక కుమ్మర్లతో మట్టితో తయారు చేయించిన వాష్‌బేసిన్లను వాడారు. ఒక ఇల్లు డబుల్ బెడ్ రూం, మరో ఇల్లు త్రిబుల్ బెడ్ రూం కాగా, డైనింగ్‌హాల్, కిచెన్‌లతోపాటు రెండు వైపుల విశాలమైన వరండాలను నిర్మించారు. చేదబావికి పెద్ద పూల కుండీ రూపాన్నిచ్చారు. ప్రహరి నిర్మించి ఆవరణలో అందమైన మొక్కలు నాటారు.



చేదబావి



మట్టితో చేసిన వాష్‌బేసిన్



రాతి స్తంభం




కిచెన్

కాంక్రీట్ భవనం వద్దని...

ప్రకాష్‌గౌడ్, సాగర్‌గౌడ్‌లకు గతంలో సిమెంటు రేకుల ఇళ్లు ఉండేవి. వర్షాకాలంలో ఉరవడం.. వేసవిలో వేడి తట్టుకోలేక కొత్త ఇళ్లను నిర్మించుకోవాలనుకున్నారు. అందరికి భిన్నంగా తమ గృహాలు ఉండాలనుకున్నారు. అర ఎకరం భూమిలో రెండు ఇళ్లు వచ్చేలా ప్లాన్ చేసుకున్నారు. ఆర్‌సీసీ భవనాలు కట్టుకుంటే ఒక్కో ఇంటికి రూ.40 లక్షల కంటే ఎక్కువనే ఖర్చు అవుతుందని, తక్కువ బడ్జెట్‌లో ఇళ్లు కట్టుకోవాలనుకున్నారు. సాయిరాం సూచన మేరకు ఏకో ఫ్రెండ్లీ ఇళ్లు కట్టుకోవడమే మంచిదని గూనతో ఇళ్లు నిర్మించుకోవాలనుకున్నారు. సాధ్యమైనంత తక్కువ సిమెంటు వాడి ఆరు నెలల్లో నిర్మాణం పనులు పూర్తి చేశారు. మోడ్రన్ భవంతుల్లో ఉన్న విధంగానే లివింగ్‌రూం, డైనింగ్‌హాల్, గెస్ట్ రూం, మాస్టర్ బెడ్‌రూమ్, చిల్డ్రన్ బెడ్‌రూం, కిచెన్, పూజగది, ఇలా అన్ని వసతులు కలిగి ఉన్న ఇళ్లను నిర్మించుకున్నారు. ఒక్కో ఇంటికి రూ. 12 లక్షల వరకు ఖర్చు అయిందని సాగర్‌గౌడ్ చెప్పారు. ఆరుబయట మండపం, గార్డెన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.

పాజిటివ్ ఎనర్జీ వస్తుంది..



గోపురం (పిరమిడ్)లా ఎత్తుగా కట్టిన ఇళ్లలో పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. అందులో నివసించే వారు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారు. ఇలాంటి నిర్మాణాలు సముద్ర తీర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటాయి. వెలుతురు, గాలి ధారళంగా వస్తుంది. ఇన్ని ప్రత్యేకతలున్న ఇంటిని సొంత ఊళ్లో నిర్మించాలని భావించి, తక్కువ ఖర్చులో పనులు పూర్తి చేశాం. ప్రకృతి ఒడిలో ఒదిగిపోయినట్టుండే పెంకుటిళ్లను ప్రస్తుతం ఇష్టపడుతున్నారు. ఇలాంటి ఇళ్లు ఇప్పుడు పట్టణాల్లో కూడా కనిపిస్తున్నాయి. మా ఇళ్లను చూసి ఈ ప్రాంతంతో పాటు పట్టణాలకు చెందిన పలువురు తమకు ఇలాంటి మోడల్‌లోనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సంప్రదించారు. వారి బడ్జెట్‌కు తగ్గ ఇళ్లు నిర్మించే ప్లాన్ చేస్తున్నాం.

-పంజాల సాయిరామ్‌గౌడ్, టెంపుల్ ఆర్కిటెక్చర్, ఘన్‌పూర్

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కుమరం భీం
జిల్లా వార్తలు
8
సోమవారం 21 అక్టోబరు 2024



బీజేపీ సభ్యత్వ నమోదు

బెజ్జూరు, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండల కేంద్రంలో ఆదివారం మాజీ జడ్పీటీసీ సుధాకర్‌రావు ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం పాటు పడుతున్న బీజేపీకి ప్రతి ఒక్కరు సహకరించాలని, ఇందులో ప్రతి ఒక్కరు కార్యకర్త బూత్ లెవల్ స్థాయిలో సభ్యత్వ నమోదును వేగవంతంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజారాం, సంతోష్, శ్యాంసుందర్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని 'గిరి' గ్రామాలు

- కానరాని రహదారి సౌకర్యాలు
- చిన్నపాటి వర్షానికే దారులన్నీ బురదమయం
- ఇబ్బందులు పడుతున్న గిరిజనులు
- నారాపూర్‌కు వంతెన, రోడ్డు లేక తంటాలు
- అవస్థలు పడుతున్న ఐదుగూడేల ప్రజలు


నారాపూర్ గ్రామానికి వెళ్లే దారిలోని లోలెవల్ వంతెన

కాగజ్‌నగర్ , అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉన్న పలు గిరి గ్రామాలకు రవాణా వ్యవస్థ సక్రమంగా లేక గిరిజనులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. కాగజ్‌నగర్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న నారాపూర్, గోంది, మారిగూడ, తుమ్మిగూడ, భీమన్‌గోంది గ్రామాల ప్రజలు రోడ్డుసౌకర్యంతోపాటు ఇతర వసతరులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేదు. అలాగే అనుసంధానంగా ఉన్న వంతెన పూర్తిగా తెగిపోయింది. చిన్నపాటి వర్షం వస్తే చాలు రవాణా సౌకర్యం పూర్తిగా స్తంభించిపోతుంది. రాత్రి వేళల్లో అత్యవసరమొస్తే దేవుడిపై భారం వేసి కాలం గడపాల్సిన పరిస్థితి. నారాపూర్ గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా బురదమయంగా ఉంది. బండలు తేలి ఉండటంతో ద్విచక్ర వాహనం వెళ్లేందుకు కూడా వీలుండదు. ఈ గ్రామంలో 25 కుటుంబాల గిరిజనులు నివసిస్తున్నారు. వీరందరికి పంట పొలాలే జీవనాధారం. ఈ గ్రామానికి ముందు ఉన్న వంతెన పూర్తిగా కూలి పోయింది. వంతెన బాగుచేయాలని పలు మార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ కూడా ఇంతవరకు పరిష్కరించ లేదని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు, నాయకులు తమ గ్రామానికి వచ్చిపోతున్నా కూడా ఇంతవరకు సమస్య పరిష్కరించ లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇక వర్షాకాలంలో బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని గిరిజనులు పేర్కొంటున్నారు.


రాళ్లు తేలిన నారాపూర్ గ్రామానికి వెళ్లే బురద రోడ్డు

వర్షం వస్తే భయమేస్తుంది..
-మానేపల్లి భీమయ్య, నారాపూర్



వర్షం వచ్చిందంటే చాలు తమ గ్రామానికి రహదారి సౌకర్యం ఉండదు. బండలు తేలిన బురదరోడ్డు ఉంటుంది. ద్విచక్ర వాహనంపై కూడా వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. తమ గ్రామానికి సమీపంలో వంతెన ఉంది. ఈ వంతెన పూర్తిగా నీట మునుగుతుంది. అత్యవసరమొస్తే దేవుడిపైనే భారం వేస్తాం. చాలా దుర్భరమైన పరిస్థితిలో కాలం వెళ్లదీస్తున్నాం. అధికారులు, నాయకులకు చెప్పిన కూడా ఇంత వరకు ఎలాంటి పరిష్కారం కాలేదు.

వర్షాకాలం రాకపోకలుండవు..
-ఎమ్మాజీ, నారాపూర్



గ్రామానికి వంతెన, రోడ్డు లేకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉంది. వర్షం కాలం రాకపోకలుండవు. ఎండాకాలం, చలికాలం మాత్రం బండరాళ్ల మధ్య నుంచి కష్టం మధ్య రాకపోకలు చేస్తుంటాం. బండలు తేలిన, బురదతో నిండిన రోడ్డు ఉంటుంది. అధికారులు స్పందించి మా గూడేనికి రవాణా సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది.

వంతెన నిర్మిస్తే చాలు..
-ఆత్రం పోశం, నారాపూర్



మాకు వంతెన నిర్మిస్తే సరిపోతుంది. చిన్నపాటి వర్షానికే గుట్టల నుంచి నీరు ఉధ్రుతంగా పారుతుంటుంది. దీంతో గ్రామానికి ముందు న్న చిన్న వంతెన మునిగిపోతుంది. ఏమీ చేయాలో అర్థం కాదు. అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోవటం లేదు. నాయకులకు చెప్పినా కూడా పట్టించుకునే వారేలేరు. రాత్రి వేళల్లో ఏదైనా అయితే దేవుడిపైనే భారం వేస్తున్నాం.

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం: ఎస్పీ

ఆసిఫాబాద్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుందామని ఎస్పీ పిలుపునిచ్చారు. నేటినుంచి ఈనెల31 వరకు పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్ డేను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని తొలిరోజు సోమవారం జిల్లా ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో అమరవీరుల సంస్మరణదినం నిర్వహిస్తామన్నారు. అలాగే అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడంతోపాటు శోక్‌శ్రస్త్ పరేడ్ నిర్వహిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా, జిల్లాలోని ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై అమరవీరులకు నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం కవాతు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కోరారు.

ఐరా సీడ్స్ పంటల క్షేత్ర ప్రదర్శన


రైతును సన్మానిస్తున్న ఐరా సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధులు

ఆసిఫాబాద్ రూరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలం బూర్గుడలో ఐరా సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం రైతు హనుమంతు పొలంలో ఐరాఏ1, రావణ్ బీజీ2 అనే రకాల మీద సుమారు 300నుంచి 400మందిరైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లు రాచమల్ల హుమంతరావు, ఎస్ రవిరెడ్డి, ఏపీ, తెలంగాణ మార్కెటింగ్ మేనేజర్ బి రాజేష్ కంపెనీ వివిధ జిల్లాల ఇన్‌చార్జిలు ఎం సుమర్, ఎం సంపత్, ప్రవీణ్, జగన్, శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు మాట్లాడుతూ రైతులు ఐరా సీడ్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రావన్ అనేరకం వివిధ చీడపీడలను తట్టుకొని వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకొని అధికదిగుబడును ఇచ్చేరకంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మోహర్‌సాయి, ఆశీష్, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, రైతులు పాల్గొన్నారు.

కుమరం భీం వర్ధంతి


ప్రత్యేక పూజలు చేస్తున్న ఆదివాసీ నాయకులు

వాంకిడి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కుమరం భీం వర్ధంతిని ఆదివారం మండలకేంద్రంలో ఘనంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని కుమరంభీం విగ్రహం వద్ద ధ్వజారోహన చేసి గిరి జనుల సాంప్రదాయంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం కుమరం భీం విగ్రహానికి ఆదివాసులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గిరిజనుల హక్కుల సాధన కోసం ఆదివాసీ గిరిజనులు కుమరం భీం స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాలని తుడుందెబ్బ రాష్ట్ర గౌరవఅధ్యక్షుడు కోట్నకవిజయ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్, ఎస్సై ప్రశాంత్, మండల నాయకులు కోట్నక రాంషావు, సోయం భీంరావు, ఆదివాసీలు పాల్గొన్నారు.

కుమరం సూరు వర్ధంతి


కుమరం సూరుకు నివాళులు అర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

వాంకిడి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కుమరం సూరు 27వ వర్ధంతిని ఆదివారం మండలకేంద్రంలోని కోలాం సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కుమరం సూరు విగ్రహం వద్ద కోలాం ఆదివాసీ గిరిజనులు ధ్వజారోహన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుమరంసూరు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కోలాం సంక్షేమసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి సీడాం అన్నిగా, తుడుందెబ్బ రాష్ట్ర గౌరవఅధ్యక్షుడు కోట్నక విజయ్, జిల్లా అధ్యక్షుడు కోవవిజయ్, మండల అధ్యక్షుడు కోట్నక రాంషావు, ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

మొన్న అలా.. నేడు ఇలా!

- కొట్టుకుపోయిన గుండి వంతెన
- ఒక్కరోజులోనే ఆవిరైన ఆనందం


శుక్రవారం గుండి పెద్దవాగుపై తాత్కాలికంగా మట్టితో నిర్మిస్తున్న రోడ్డు


శనివారం రాత్రి కురిసిన వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు

ఆసిఫాబాద్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండి గ్రామానికి వెళ్లడానికి మధ్యలో పెద్ద వాగుపై ఎమ్మెల్యే కోవ లక్ష్మి శుక్రవారం తాత్కాలిక వంతెన నిర్మించగా శనివారంరాత్రి కురిసిన భారీవర్షానికి వాగు ఉప్పొంగడంతో ఆదివారం ఉదయం వరకు కొట్టుకుపోయింది. దీంతో గ్రామస్థుల సంతోషం ఒక్కరోజులోనే ఆవిరైంది. ప్రతిసంవత్సరం అక్టోబరులో మట్టితో తాత్కాలిక వంతెన వేసుకోవడం ఒక్కరోజులోనే కొట్టుకుపోవడం పరిపాటిగా మారింది. మరో మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మళ్లీ తాత్కాలిక వంతెన నిర్మించడమా లేదా అనే మీమాంసలో నాయకులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ సందర్భంగా తాత్కాలిక వంతెనకాకుండా శాశ్వత ప్రాతిపదికన వంతెననిర్మాణం చేపట్టితమకష్టాలు తీర్చాలనిగ్రామస్థులు కోరుతున్నారు.

బుద్ధుడి మార్గంతోనే సుఖమయ జీవనం

వాంకిడి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): బుద్ధుడి మార్గంతోనే ప్రతిఒక్కరి జీవనంలో సుఖమయ జీవితం ఉంటుందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ అన్నారు. మండలంలోని ఖమాన గ్రామంలో ఆదివారం నిర్వహించిన వర్షవాస్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని అన్నిగ్రామాల్లో బుద్ధుడు, అంబేద్కర్ జరగడం శాంతిమార్గానికి నిదర్శణమన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ జిల్లా నాయకులు శ్యాంరావు, తుకారాం, వినీష్, తిరుపతి, విజయ్, విలాస్, సందీప్, సంతోష్, కిషన్‌లు మాట్లాడారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

కౌటాల, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుమ్మిడిహెట్టి గ్రామానికి చెందిన సత్పుతె చంద్రశేఖర్ ఇటీవల డీఎస్సీ-2024లో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా నియమకం కావడంతో ఆదివారం మండలకేంద్రంలోని ఆరెసంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మౌంట్ పతల్స్ పర్వతాన్ని అధిరోహించిన జిల్లా విద్యార్థిని



బ్యానర్‌తో సంజన

దహెగాం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోత్మీర్ గ్రామానికిచెందిన నాయికిని సత్యనారాయణ-సుజాత దంపతుల కుమార్తె సంజన హిమాచల్‌ప్రదేశ్‌లోని మౌంట్ పతల్స్ పర్వతాన్ని అధిరోహించింది. సంజన ప్రస్తుతం కరీంనగర్‌లోని శ్రీచైతన్య డిఫెన్స్‌అండ్‌స్పోర్ట్స్ అకాడమిలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. ఈనెల 7న హిమాచల్‌ప్రదేశ్‌లోని మనాలిలోని మౌంట్ పతల్స్ 4250మీటర్ల ఎత్తు కలిగిన పర్వతాన్ని అధిరోహించేందుకు 48మంది విద్యార్థులు బయలుదేరి వెళ్లారు. వీరిలో సంజన కూడా ఉన్నారు. పర్వతాన్ని ఎక్కి మాదకద్రవ్యాలు వద్దు... జీవితం ముద్దు అనే నినాదాన్ని గొంతెత్తి చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు సంజనను సన్మానించి మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

సీఈవోను విధుల నుంచి తొలగించాలి

బెజ్జూరు, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రొటోకాల్ పాటించని దహెగాం పీఏసీఎస్ సీఈవోను విధుల నుంచి తొలగించాలని కాంగ్రెస్ నాయకులు శంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఇటీవల దహెగాంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చగా మార్కెట్‌కమిటీ చైర్మన్‌ను ఆహ్వానించలేదన్నారు. ఎస్సీ సామా జిక వర్గానికి చెందిన చైర్మన్‌ను అవమానపరిచారన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజారాం, విష్ణుమూర్తి, జాహిద్‌హుస్సేన్, మురళీగౌడ్, అంకయ్య, లక్ష్మణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సమ్మేళనానికి తరలివెళ్లిన ఏఈవోలు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): 20రోజులుగా వ్యవసాయశాఖలో ఉన్నతాధికారులకు ఏఈవోలకు మధ్య డిజిటల్ పంటసర్వే విషయంలో తీవ్రమైన అగాధం ఏర్పడింది. ఏడు సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో ఎలాంటి సహాయకులు లేకుండా తలకుమించి భారాన్ని భరిస్తూ శారీరక, ఆర్థికనష్టాల కారణంగా తీవ్రమైన నిరాశ నిస్పృహలతో పనిచేస్తున్న ఈఏవోలు ఏడు సంవత్సరాలలో తమసమస్యల గురించి ఉన్నతాధికారులకు పలు మార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. ఈనేపథ్యంలో ఆదివారం మేడ్చల్ జిల్లా షామిర్‌పేట మండలం తూములకుంటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమ్మేళనానికి జిల్లాలోని 40మంది ఏఈవోలు బయలుదేరి వెళ్లారు.

In the Court of Shri. .P.Kulkarni,
Jt. Civil Judge (Sr.Dn.) Chandrapur
"Form No.1A"
Notice for service by advertisment in a Newspaper
(O.V.,R.20)
Fixed On 24/10/2024
H.M.P. No. 73/2024
(Pratima Bhagyajit Malik-vs-Bhagyajit Ajit Malik)
To,
Shri. Bhagyajit Ajit Malik
R/o. No.3 Isgao, Kagajnagar,
Tah-Kagajnagar, Dist- Asifabad
WHEREAS Pratima Bhagyajit Malik has filed an application, for dessolution of marriage by decree of divorce U/s. (i-a)&(i-b) of Subsec. (1) of Sec. 13 of Hindu Marriage Act, 1955, you are hereby summoned to appear in this Court in person or by a pleader on the 24th day of October 2024, at 11-00 O'clock, to answer the same, failing which the application will be disposed of ex-parte.
Given under my hand and the seal of the Court
Date: 02-10-2024
(Assistant Superintendent)
Court of Civil Judge, Sr.Dn.,
Chandrapur.

ఆకట్టుకుంటున్న పచ్చదనం



కాగజ్‌నగర్-అంకుసాపూర్ మధ్యలో గల ప్రధానరోడ్డుకు ఆనుకొని ఉన్న కొండ పచ్చదనంతో ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతంలో ఫొటోలు దిగేందుకు కాగజ్‌నగర్‌తోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడికి వస్తున్నారు. పచ్చని పంటపొలాలు, కొండతో ఈ ప్రాంతం చూడముచ్చటగా కనిపిస్తోంది.
- కాగజ్‌నగర్

ఉద్యోగాలు సాధించిన టీచర్లకు సన్మానం

వాంకిడి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖమాన గ్రామంలో డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన బండె తిరుపతి, గుడిసెల ప్రశాంత్, మెంగినె సునీత, నాగోసె భీమ్‌రావును ఆదివారం ప్రభుత్వపాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు సన్మానించారు. గ్రామంనుంచి నలుగురు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దర్గయ్య, జాడి సంతోష్, తుకారాం, శారద, హరీష్, దశ్వంత్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


రాష్ట్ర స్థాయిలో సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బర్కత్‌పురాలో నిర్వహించిన మున్నూరు కాపు సంఘ సమావేశంలో జిల్లాకు చెందిన పలువురు మున్నూరు సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సంఘబలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకన్న, సురేష్, వెంకటేష్, గణపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు పూర్తి చేయాలి

వాంకిడి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో జాతీయరహదారి పక్కన ఉన్న డ్రెయినేజీ పనులను పూర్తి చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు మేనేజర్ రంజన్‌కుమార్‌ను కోరారు. డ్రైనేజీ నిర్మాణపనులు పూర్తిచేయక పోవడంతో మురుగునీరు, వరద నీరు ఇండ్లసమీపంలో నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. అయనతోపాటు అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జైరాం ఉప్రె, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

పడమటి సంధ్యారాగం



చుట్టూపచ్చని పంట పొలాలు, అస్తమించే ముందు సూర్యుడు తన కిరణాలను భూమిపైకి ఇలా ప్రసరించాడు. ఆదివారం సాయంత్రం మండలంలో కనిపించిన కమనీయ భానుడి రూపం పలువురిని అలరించింది. రోజంతా పరిభ్రమించి అలిసిపోయాను మళ్లీరేపు కలుద్దాం అంటూ అస్తమించాడు.
- చింతలమానేపల్లి